క్లుప్తంగా

సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ ఆకస్మిక బదిలీ

సైదాబాద్: సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవి ఆకస్మికంగా బదిలీ అయ్యారు. నెల రోజుల క్రితమే ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన ఆయనను శనివారం నగర్ పోలీస్ కమిషనర్ సీసీఎస్ విభాగానికి బదిలీ చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో విఫలం కావడం, విధి నిర్వహణలో అసమర్థత వంటి అంశాలపై సంబంధిత డీసీపీల నివేదిక ఆధారంగా నగరంలోని ముగ్గురు ఎస్‌హెచ్‌ఓలపై కమిషనర్ బదిలీ వేటు వేశారు. అందులో భాగంగానే సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ ఎం.రవిని సైతం బదిలీ చేసినట్టు సమాచారం. సైబర్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సీతారాములను సైదాబాద్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా కమిషనర్ నియమించారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ అభినందనీయం



విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఏసీపీ జానకిరెడ్డితో ఫౌండేషన్ సభ్యులు

చంపాపేట: పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా వైఆర్‌పీ ఫౌండేషన్ అధినేత ఎలిశాల రవిప్రసాద్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని ఎల్‌బీనగర్ ఏసీపీ జానకిరెడ్డి అన్నారు. శనివారం కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజనేయ ఆలయ ప్రాంగణంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఏసీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 10 వేల విగ్రహాలను పరిసర కాలనీవాసులకు పంపిణీ చేశారు. ఫౌండేషన్ కోఆర్డినేటర్లు ఎడ్ల వాసుదేవ రెడ్డి, శ్రీనివాసగుప్తా, శేషగిరిరావు, యశ్వంత రెడ్డి, రఘువీరారెడ్డి, వెంకటేశ్వర్లు, అనిల్, ఆలయ పాలక మండలి చైర్మన్ నల్లా రఘుమారెడ్డి, సభ్యులు సురేందర్‌రెడ్డి, కిరణ్, రఘు, ఈఓ శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

శారీరక దృఢత్వానికి సైక్లింగ్ దోహదం

చాదర్‌ఘాట్: ఆరోగ్యకరమైన జీవనంపై అవగాహన కల్పించేందుకు మలక్‌పేట కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం సైక్లోథాన్ నిర్వహించారు. సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ రూపేష్ జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మలక్‌పేట కేర్ హాస్పిటల్ నుంచి మొదలైన సైక్లోథాన్ దిల్‌సుఖ్‌నగర్ మెట్రో స్టేషన్ వరకు వెళ్లి తిరిగి హాస్పిటల్ వద్దకు చేరుకుంది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రాన్యూల్ ఇండియా ఫార్మాస్యూటికల్ ఈడీ ఉమా చిగురుపతి మాట్లాడుతూ, శారీరక, మానసిక దృఢత్వానికి సైక్లింగ్ దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రియాజ్ ఉల్ హసన్, ఎమ్మెల్యే బలాల, హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ విజయ్ సేఠీ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఎల్లటూరులో వెలుగుచూసిన వైద్య శాసనం

- వివరాలు వెల్లడించిన ఎన్‌ఐఐఎంహెచ్



అధికారులు వెలికి తీసిన వైద్య శాసనం

సైదాబాద్: ఏపీలోని వైఎస్‌ఆర్ కడప జిల్లా పిల్లిమర్రి మండలం ఎల్లటూరు గ్రామంలో వైద్య శాసనం ఒకటి వెలుగులోకి వచ్చింది. భారత ప్రభుత్వ సాహి ప్రాజెక్ట్‌లో భాగంగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ సంస్థ (ఎన్‌ఐఐఎంహెచ్) అధికారుల బృందం శనివారం గ్రామంలోని ప్రాచీన శివాలయం సమీపంలోని రహదారి వద్ద ఈ శాసనాన్ని వెలికి తీసింది. పూర్వకాలంలో ఎల్లటూరు గ్రామం పశు వైద్యానికి సంబంధించి ప్రసిద్ధి చెందినట్లు శాసనం ద్వారా తెలుస్తోందని సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జీపీ ప్రసాద్ తెలిపారు. గ్రామ చరిత్రను తెలిపే ఈ శాసనాన్ని భావితరాల కోసం భద్రపర్చాల్సిన అవశ్యకతను ఆయన గ్రామస్తులకు వివరించారు. రహదారి విస్తరణలో కూరుకుపోయిన ఈ శాసనం వెలికి తీయడంలో మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, చంద్రారాయుడు, వెంకటస్వామి, ఇతర గ్రామస్తులు సహాయం చేశారన్నారు. సంస్థ బృందంలో కె.శ్రీనివాసరావు, రవిబాబు, మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

వికలాంగులకు 5 శాతం ఇళ్లు కేటాయించాలి

చాదర్‌ఘాట్: డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని పలువురు దివ్యాంగ సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు వారు మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమ భవన్‌లో దివ్యంగుల శాఖ డైరెక్టర్ శైలజను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖ ఉత్తర్వు జీఓ 33 ప్రకారం వికలాంగులకు 5 శాతం కేటాయింపులు జరగడం లేదని తెలిపారు. ఈనెల 21 నుంచి మొదలయ్యే రెండో విడత పంపిణీలో తప్పనిసరిగా జీఓ అమలు చేయాలని వారు కోరారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని వారికి డైరెక్టర్ హామీ ఇచ్చారు. దివ్యాంగ నాయకులు శ్రీనివాసులు, గంగారాం, నాగభూషణం తదిదరులు పాల్గొన్నారు.

మట్టి గణేశులనే పూజిద్దాం..
కాలుష్యాన్ని తరిమికొడదాం

వలుచోట్ల జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

హస్తినాపురం: రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే ఏర్పాటు చేయాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ రోడ్డులోని కార్పొరేటర్ కార్యాలయంలో ఆమె జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుజాతానాయక్ మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాల వల్ల కాలుష్యం ఏర్పడి పర్యావరణం దెబ్బతింటోందని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని అన్నారు. శ్రీరమణకాలనీ అధ్యక్షుడు బాలాజీరావు, అగ్రికల్చర్ కాలనీ అధ్యక్షుడు మణిపాల్‌రెడ్డి, సాయినాథ్, మమత, మల్లేశ్‌గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, భవాని పాల్గొన్నారు.

చంపాపేటలో...

చంపాపేటలోని వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ ఉచితంగా సరఫరా చేసిన మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులంతా పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడి విగ్రహాలనే పూజించాలని కోరారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు సద్ది సందీప్‌రెడ్డి, సుంకరి రమేశ్‌గౌడ్, గూడూరు అవినాష్‌రెడ్డి, రాంపురం శ్రీనివాస్, రాజేశ్ టింగ్లికర్, బానుక రమేశ్, శ్రీశైలం, విష్ణు, కల్యాన్, అంజి, సాయిప్రసాద్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.



హస్తినాపురంలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సుజాతానాయక్

మూసారంబాగ్‌లో...

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ లోని శాలివాహననగర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో, ఎస్‌బీఐ ఆఫీసర్స్‌కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి మట్టి వినాయకులను ప్రజలకు పంపిణీ చేశారు. ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం చైర్మన్ దొంతుల మాణిక్‌రెడ్డి, వెంకటేశ్వర ఆలయ చైర్మన్ పూర్ణచందర్‌రావు, ఎస్ఎఫ్ఏలు ముజీబ్, గణేష్, సుభాష్, శ్రీను పాల్గొన్నారు.

రెడ్డి బస్తీలో...

సైదాబాద్: మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి సైదాబాద్ రెడ్డిబస్తీలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి కాలనీవాసులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. సైదాబాద్‌లోని కాలనీలు, బస్తీల వాసులు మట్టి గణపతుల విగ్రహాల కోసం తమను సంప్రదించాలని కోరారు.



విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, చైర్మన్ మాణిక్‌రెడ్డి

'బచ్‌పన్ – అకడమిక్ హైట్స్' విద్యార్థుల ర్యాలీ

నాగోలు: కొత్తపేటలో బచ్‌పన్- అకడమిక్ హైట్స్ పబ్లిక్ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి గణపతులతో కొత్తపేట, మోహన్‌నగర్, సీటీఓ కాలనీల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్టి గణపతినే పూజిద్దాం..నేటి కాలుష్యాన్ని అరికడదామని నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జితేంద్రదేవి, ఇన్‌ఛార్జి స్వీటీ తదితరులు పాల్గొన్నారు.



చంపాపేటలో పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి



విగ్రహాలను పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి



ర్యాలీ నిర్వహిస్తున్న బచ్‌పన్-అకడమిక్ హైట్స్ స్కూల్ విద్యార్థులు

మండపాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి



సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు

ఎల్‌బీనగర్: వినాయక చవితి పర్వదినం సందర్భంగా కాలనీల్లో ఏర్పాటు చేస్తున్న గణపతి మండపాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాలు కల్పించాలని బీఎన్‌రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. శనివారం స్థానికంగా హయత్‌నగర్ సర్కిల్ డీసీ రవీందర్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ...గణపతి నిమజ్జన సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారుల పక్కన ఉన్న చెట్ల కొమ్మలు తొలగించటంతో పాటు, కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఏసీపీ భీమ్‌రెడ్డి కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, చింతల అరుణ, సురేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వినాయక ఉత్సవాలు

రైస్ మిల్లర్స్ అసోసియేషన్



కమిటీ సభ్యులతో కలిసి ఉత్సవాల బుక్‌లెట్ విడుదల చేస్తున్న లక్ష్మీనారాయణ, లక్ష్మణ్

మలక్‌పేట: హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్టు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, ఉత్సవకమిటీ చైర్మన్ వూరె లక్ష్మణ్ తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్ కార్యాలయంలో శనివారం గణేష్ ఉత్సవాల బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ, వూరె లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ, 24 సంవత్సరాలుగా వినాయక చవితి నిర్వహిస్తున్నామని, సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా కుంకుమ, పుష్పార్చనలు, 56 రకాల స్వీట్లు, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇదే క్రమంలో ఈ ఏడాది ఈనెల 18 నుంచి 27వ తేదీ వరకు పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొద్దటూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి రాముని రామనాథం, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి పాల మధుసూదన్, కోశాధికారి నరేష్‌కుమార్ గోయల్, ఉత్సవ కమిటీ కోశాధికారి ఆమేటి శ్రీనివాస్, పద్మాల శేఖర్, మోత్కురి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోనే ఉంటా: జోగు రాములు

నాగోలు: బీఆర్‌ఎస్ అధినేత సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అడుగుజాడల్లో పనిచేస్తూ టీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎస్సీ సెల్ చైర్మన్ జోగు రాములు తెలిపారు. శనివారం ఆయన ఎమ్మెల్యే సు.దీర్‌రెడ్డిని కలిశారు. అనంతరం కొత్తపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వస్తున్న వార్తలను ఖండించడంతో పాటు వివరణ ఇచ్చారు. కొత్తపేట జరిగిన ఓ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మధుయాష్కి పాల్గొన్నారని, అనుకోకుండా ఆ కార్యక్రమానికి వెళ్లిన తనకు కొందరు నాయకులు కాంగ్రెస్ కండువా కప్పడంతో తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రచారం జరిగిందన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఇష్టం లేదని, బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతానని రాములు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహమ్మద్ యాసిన్, జోగు నాగేష్, ఇటికాల యాదగిరి, రాజేష్, సాయిలు, ప్రదీప్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసిన జోగు రాములు

ప్రకాశ్ గౌడ్‌తో పార్టీకి ఎలాంటి ప్రయోజనం లేదు: బీఆర్‌ఎస్



మాట్లాడుతున్న లింగాల రాహుల్‌గౌడ్

నాగోలు: సొంత ప్రయోజనాల కోసం ప్రాకులాడే వ్యక్తి మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాశ్ గౌడ్ అని, ఆయన వల్ల బీఆర్‌ఎస్ పార్టీకి, కార్యకర్తలకు ఎలాంటి ప్రయోజనం లేదని, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని కొత్తపేట డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్ హెచ్చరించారు. కొత్తపేటలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీలో ఉన్నప్పుడు, ప్రస్తుతం బీఆర్‌ఎస్‌లో నాయకులు, కార్యకర్తలతో గొడవలు పెట్టుకొని, తన మాటపై తనకే నమ్మకంలేని ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలోకి మారుతూ తన అసలు రంగును బయటపెట్టాడన్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కబ్జాలు చేస్తూ, అవినీతికి పాల్పడుతుంటే ముఖ్యమంత్రి వత్తాసు పలుకుతున్నాడని ఆరోపించడం సరైంది కాదన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ కోసం ఏనాడు పనిచేయని ప్రకాశ్ గౌడ్ పార్టీ నాయకులపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు రాగిరి ఉదయ్ గౌడ్, తాళ్ల శ్రీశైలం గౌడ్, విజయ గౌడ్, ఇటుకల యాదగిరి, జోగు నగేష్ పాల్గొన్నారు.

ఈవీఎంల పనితీరుపై అవగాహన

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ శ్రీపురంకాలనీ ఇండోర్ స్టేడియంలో జీహెచ్‌ఎంసీ ఏఈ వెంకన్న ఈవీఎంల పనితీరుపై ప్రజలకు అవగాహన కలిగించారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ, ఈవీఎంల పనితీరుపై ప్రజలకు ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సుందర్ రావు, నాయకులు సందీప్, దినేష్, సంతోష్ పాల్గొన్నారు.

విజయభేరి సభను జయప్రదం చేయండి

వనస్థలిపురం: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఆదివారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహయాదవ్ అన్నారు. శనివారం ఆయన వనస్థలిపురంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో బహిరంగసభకు హాజరు కావాలని కోరారు. సమావేశంలో నాయకులు మసూద్ అలీ, స్వర్ణ మాధవి, యాదయ్య, బాలరాజు, భాను, కవిత, మధుసూదన్‌రెడ్డి, యూసుఫ్, దుర్గేష్, నరసింహ, వెంకటేష్, మహమూద్, సోని, అజయ్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

వైశ్య గర్జన సభను విజయవంతం చేయాలి: కాచం



సభ పోస్టర్ విడుదల చేస్తున్న కాచం సత్యనారాయణ గుప్తా తదితరులు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌గర్ స్టేడియంలో అక్టోబర్ ఒకటో తేదీన నిర్వహించే వైశ్య గర్జన సభను విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక అధ్యక్షుడు కాచం సత్యనారాయణ గుప్తా అన్నారు. ఆర్‌కేపురంలోని వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ మంచుకొండ సురేందర్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన 'వైశ్యుల ఆత్మగౌరవం-హక్కుల సాధన' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో పేరుకే అగ్రకులు వారుగా బతుకుతున్నామని, వైశ్యుల్లో చాలామంది పరిస్థితి చాలా దీనంగా ఉందన్నారు. వైశ్యుల బతుకులు మారాలంటే కార్పొరేషన్ ఏర్పాటు ఒక్కటే మార్గమన్నారు. అక్టోబర్ 1న సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే వైశ్య గర్జన సభలో అత్యధికంగా పాల్గొని వైశ్యుల సత్తా చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పది డిమాండ్లతో కూడిన వైశ్య గర్జన సభ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా, ఆర్య వైశ్య చైతన్య పోరాట సమితి నేషనల్ అధ్యక్షుడు ప్రేమ్ గాంధీ, రామకృష్ణ మురిశెట్టి శ్రీనివాస్, నల్లపాటి బసంత్, జగిని రమేష్ గుప్తా, తోట రంగయ్య, వైశ్య వికాస వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

నకిలీ సర్టిఫికెట్ల ముఠా ఆటకట్టు

- ఆరుగురి అరెస్టు
- పరారీలో ప్రధాన సూత్రధారి

నాగోలు: విదేశాలకు వెళ్లాలనుకునే వారికి దేశంలోని వివిధ యూనివర్సిటీలు, బోర్డులకు సంబంధించిన నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లు తయారు చేసి విక్రయిస్తున్న ముఠా గుట్టును సరూర్‌నగర్, ఎల్‌బీనగర్ ఎస్ఓటీ పోలీసులు రట్టు చేశారు. సర్టిఫికెట్ల విక్రేతతో పాటు ఐదుగురు కొనుగోలుదార్లను అరెస్టు చేశారు. వీరి నుంచి వివిధ వర్సిటీల బీటెక్, డిగ్రీ, బోర్డుల టెన్త్ నకిలీ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం...నగరంలోని రాజేంద్రనగర్‌లో నివాసం ఉంటున్న మహమ్మద్ అఫ్రోజ్ (34) బంజారా హిల్స్‌లోని ఐఎస్‌బీఎం అనే సంస్థలో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. సులభంగా డబ్బు సంపాదించేందుకు నకిలీ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లు సరఫరా చేస్తున్న ఢిల్లీకి చెందిన అషు అలియాస్ సద్దాంతో ముఠా కట్టాడు. చదువు మధ్యలో ఆపేసిన వారికి, ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లేవారికి సుమారు 3 లక్షలు తీసుకొని డిగ్రీ, బీటెక్ సర్టిఫికెట్లు నకిలీవి అందజేస్తున్నాడు. ఈ వ్యవహారంపై విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు మహమ్మద్ అఫ్రోజ్‌ను మొదట అరెస్టు చేసి అతడి వద్ద సర్టిఫికెట్ కొనుగోలు చేసిన సికింద్రాబాద్ చెందిన కడారి మణికంఠ, రాయదుర్గంకు చెందిన ఏలేటి రత్న కిషోర్, మహబూబ్ నగర్‌కు చెందిన షాబాజ్ అలీఖాన్, కీసరకు చెందిన సుశీల్ కుమార్, బాలానగర్ చెందిన బాలకృష్ణలను పోలీసులు అరెస్ట్ చేశారు.నకిలీ సర్టిఫికెట్లు సరఫరా చేస్తున్న ప్రధాన సూత్రధారి అషు అలియాస్ సద్దాం పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. వీరి వద్ద నుంచి నకిలీ మార్కుల సర్టిఫికెట్లు, అడ్మిట్ కార్డులు, మైగ్రేషన్ సర్టిఫికేట్లు వంటివి స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



స్వాధీనం చేసుకున్న నకిలీ సర్టిఫికెట్లు

విమోచన వేడుకల్లో ప్రజలు భాగస్వాములు కావాలి: సామ



కొత్తపేటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సామ రంగారెడ్డి, బీజేపీ నాయకులు

నాగోలు: అమరవీరుల స్మరణలో, ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా జరుగుతున్న హైదరాబాద్ విమోచన వేడుకల్లో ప్రజలు భాగవాములు కావాలని బీజేపీ రంగారెడ్డి అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం బీజేపీ కొత్తపేట డివిజన్ ఉపాధ్యక్షుడు మంచి రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో కొత్తపేట ఓమ్ని చౌరస్తా నుంచి బైక్ ర్యాలీని సామ రంగారెడ్డి ప్రారంభించారు. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న జరగనున్న హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించా: ఎమ్మెల్యే

మన్సూరాబాద్: ఆటోనగర్ డంపింగ్ యార్డ్ స్థలంలో అద్భుతమైన ఫ్లవర్ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఆటోనగర్ పారిశ్రామికవాడలో రూ.2.88 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల హామీలో భాగంగా ఆటోనగర్‌లో ఫ్లవర్ పార్కు ఏర్పాటుకు కోర్టు కేసుల వల్ల జాప్యం జరుగుతోందని, సంబంధిత అధికారులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించానని స్పష్టం చేశారు. రోడ్డు ఎత్తుపల్లాలు సరిచూసుకుని పనులు ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న విజయశ్రీకాలనీ రోడ్డును పునర్నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు మోహన్‌రెడ్డి, మార్గం రాజేష్, చీర్క నర్సిరెడ్డి, భీమిడి నర్సింహారెడ్డి, అంజయ్యగౌడ్, జంగయ్యయాదవ్, నాయకులు ఈశ్వరమ్మయాదవ్, జక్కిడి మల్లారెడ్డి, జగదీష్‌యాదవ్, నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, జగదీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆటోనగర్ పారిశ్రామికవాడలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నాకు సమాచారం ఇవ్వకుండానే శంకుస్థాపనా?: కొప్పుల



మన్సూరాబాద్: స్థానిక కార్పొరేటర్ అయిన తనకు ముందుగా సమాచారం ఇవ్వకుండా ఆటోనగర్ పారిశ్రామికవాడలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో శంకుస్థాపన చేయించి పారిశ్రామికవాడ అధికారులు తనను అవమానించారని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆయన పేర్కొన్నారు. శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని ఆయన శనివారం పరిశీలించి మాట్లాడారు. ఆటోనగర్ పారిశ్రామికవాడలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, ఎస్‌టీపీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.7.30 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేద్దామని తాను అధికారులను పలుమార్లు కోరినా.. ఇవి కేంద్ర నిధులు కావునా శంకుస్థాపన చేయాల్సిన అవసరం లేదని తనతో చెప్పి.. ఇప్పుడు ఎమ్మెల్యేతో ఎలా శంకుస్థాపన చేయించారని ప్రశ్నించారు.తనకు ముందస్తు సమాచారం ఇవ్వాల్సిన అధికారులు.. ఉదయం 8.30 గంటలకు శంకుస్థాపన పెట్టుకుని 8 గంటలకు సమాచారం ఇవ్వడంలో మతలబు ఏంటని ప్రశ్నించారు. స్థానిక కార్పొరేటర్ అయిన తనను కావాలనే టీఎస్‌ఐఐసీ అధికారులు అవమానించారని నర్సింహారెడ్డి అన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
Ist FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD-500061.

O.A.NO. 385 OF 2023

SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB-RULE (SA) OF RULE 5 OF THE DEBT RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES 1993.

Between:
State Bank of India
SME Centre, Main Branch, at Patny Circle, Secunderabad.
Represented by its Chief Manager
...Applicant

AND

M/s.Acqa Deccan Premium
Represented by its Proprietor Smt.Thotapally Balamani H.No.7-1-02, Plot No.3/A, Bairamulaguda Road, Saroor Nagar, Hyderabad-500079.
Smt.Thotapally Balamani W/o.C.Nagender Proprietor of M/s.Acqua Deccan Premium, Aged 37 years Occ: Business
Address: Plot No.17, Maithri Kuteer, Amberpet, Hayathnagar Mandal, Ranga Reddy Dist-500 505.
... Defendant's

SUMMONS / SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION

Whereas O.A.No. 385 of 2023 is listed before the Hon'ble Presiding Officer/Registrar on 5-10-2023. (Filing date 23-02-2023 Last date 23-08-2023)

Whereas the Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.22,42,697/-. (Rupees Twenty Two Lakhs Forty Two Thousand Six Hundred and Ninety Seven only). In accordance with Sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under:

(I) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.

(II) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.

(III) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.

(IV) You shall not transfer by way of sale, lease, or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.

(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or Financial Institutions holding security interest over such assets.

You are also directed to file the Written Statement with a copy thereof furnished to the applicant to appear before the Registrar on 5-10-2023 at 10.30 A.M. failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 4th day of September, 2023.

// By Order of the Tribunal //

REGISTRAR
Debts Recovery Tribunal-II
1st floor, Triveni Complex,
Abids, Hyderabad- 500001.